ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME, Trademark, Food License (Fssai), ISI License, RNI, Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 03-05-2026 సంపుటి : 1 సంచిక :314 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



# డిప్యూటీ సీఎం పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న పవన్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. డిప్యూటీ సీఎంను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా పవన్ కల్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

## స్వచ్ఛరథాలపై నాని వీడియో.. థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్



## మమతకు చుక్కెదురు.. ఎన్నికల సంఘం సర్క్యులర్‌కు 'సుప్రీం' ఓకే

పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు వేళ టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని ఒకే వనరు (కేంద్ర ప్రభుత్వం) నుంచి ఎంపిక చేసుకునే అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.



ఓట్ల లెక్కింపులో కేవలం కేంద్ర ప్రభుత్వ సిబ్బందిని మాత్రమే నియమిస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ మమతా బెనర్జీ తొలుత కలకత్తా హైకోర్టుకు వెళ్లారు. అయితే, ఈసీ నిర్ణయంలో ఎలాంటి అక్రమం లేదని హైకోర్టు పేర్కొంది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఈ నేపథ్యంలో.. ఏప్రిల్ 13 నాటి ఈసీ సర్క్యులర్ తప్పని చెప్పలేమని స్పష్టం చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మిశ్రమంగా కౌంటింగ్ సిబ్బంది ఉంటారని తమ సర్క్యులర్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లు ఈసీ.. ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. రిటర్నింగ్ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఉంటారని, కౌంటింగ్ సిబ్బందిని నియమించే అధికారం ఆయనకు ఉంటుందని తెలిపింది.

## ఏపీ మద్యం కుంభకోణంపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి



## లైంగిక వేధింపుల కేసులో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌పై వేటు




## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

సెంట్రల్ హాలును త్వరగా పూర్తి చేయాలి

పబ్లిక్ గార్డెన్‌లో సభ్యులకు క్లబ్ ఏర్పాటు

## స్పీకర్, మండలి చర్మన్‌తో సిఎం రేవంత్ సమీక్ష

అసెంబ్లీ ప్రాంగణం పార్లమెంట్ తరహాలో పనితీరు ఉండేలా అవసరమైన మార్పులు చేపట్టాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో చేపట్టాల్సిన పనులపైన శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



## బతుకమ్మ కుంటలో పదెకరాల చెరువు ఉండేది: హైడ్రా కమిషనర్

బతుకమ్మ కుంట చెరువును పునరుద్ధరించడంపై ఎడ్ల సుధాకర్‌రెడ్డి కోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే. దీనిపై హైడ్రా కమిషనర్ రంగానాథ్ మీడియాతో మాట్లాడారు. బతుకమ్మకుంటలో అసలు చెరువు లేదని ఎడ్ల సుధాకర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారని, సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం అక్కడ పదెకరాల చెరువు ఉందని స్పష్టమైందని తెలిపారు.



## సింగపూర్‌కి ప్రభుత్వ ఉపాధ్యాయులు.. మంత్రి లోకేశ్ హర్షం

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్ శిక్షణలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులు 37 మంది సింగపూర్ పర్యటనకు వెళ్లడం పట్ల.. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. అక్కడ 5 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఆధునిక బోధన పద్ధతులు, విమర్శనాత్మక ఆలోచన, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలపై లోతైన అవగాహన పొందనున్నారని మంత్రి వివరించారు. పాఠ్య ప్రణాళిక రూపకల్పన నుంచి పాఠశాలల్లో ప్రత్యక్ష అనుభవం వరకు ప్రపంచ స్థాయి ఉత్తమ విధానాలను నేర్చుకుని, వాటిని తిరిగి మన ప్రభుత్వ పాఠశాలల తరగతుల్లో అమలు చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.



## ఓఆర్ఆర్ ప్రమాద మృతులకు కేటీఆర్ నివాళి



శంషాబాద్ సమీపంలోని ఓఆర్ఆర్‌పై జరిగిన ప్రమాదంలో మరణించిన వారికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నివాళులర్పించారు.



ఉద్యోగ సంఘాల నేతలతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఉద్యోగ సంఘాలకు సీఎం స్పష్టత ఇచ్చారు. 100 రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిల చెల్లింపుల కోసం రూ. 6వేల కోట్లు ఇస్తామని చెప్పారు. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు ఇవ్వాలని అధికారుల కమిటీని ఆదేశించామని, ఆ రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



## కోడెల శివప్రసాదరావు జయంతి.. చంద్రబాబు నివాళులు

ఏపీ మాజీ శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. పేదలకు రూపాయి వైద్యుడిగా సేవలందించారని గుర్తు చేసుకున్నారు. సంఘవిద్రోహ శక్తులు, ఫ్యాక్షనిస్టులకు ధైర్యంగా ఎదురొడ్డి నిలిచారు. పల్నాడు అభివృద్ధికి కృషి చేసిన దూరదృష్టి ఉన్న నాయకుడు" అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచిత వైద్యం



తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నారు. "ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి.

# బాల్య వివాహాలపై అవగాహన కల్పించిన ఎంపీపీ గంటిమళ్ళ రాజ్యలక్ష్మి

**- బాలికల భవిష్యత్తుకు దిశానిర్దేశం-**
**కిశోరి వికాశం క్యాంప్ నిర్వహణ**
**- సిడిపివో పర్వత వెంకటలక్ష్మి**



గాయత్రి వార్తలు

ఐసిడిఎస్ సీడీపీవో పర్వత వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం రౌతులపూడి మండల ఎంపీడీవో కార్యాలయంలో "కిశోరి వికాసం" సమ్మర్ క్యాంప్‌లో భాగంగా కిశోరి బాలికల కోసం అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బాలికలకు విద్య ప్రాముఖ్యత,కెరీర్ మార్గదర్శకత్వం,నైపుణ్యాల అభివృద్ధి,వివిధ చట్టాలపై అవగాహన,బాల్య వివాహాల నిరోధం,బాలికల ద్రత,విద్యాప్రోత్సాహం,పోషకాహారం,వ్యక్తిగత పరిశుభ్రత,స్మార్ట్‌ఫోన్ వినియోగం సైబర్ భద్రత తదితర అంశాలపై వివరించారు.ప్రతి మంగళవారం,శుక్రవారం గ్రామ స్థాయిలో జరిగే సమావేశాల్లో ఏఎన్ఎం,మహిళా పోలీస్,వీవోఏలు ఒక్కో అంశంపై శిక్షణ అందిస్తారని సీడీపీవో పర్వత వెంకటలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీమతి గంటిమళ్ల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని,బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాల వల్ల టీనేజ్ గర్భధారణ జరిగితే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు.మాజీ ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి విజయ వివిధ చట్టాలు,హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు.ఎంఈఓ సతీష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ములగపూడి పిహెచ్సీ ఎంపీహెచ్ఈఓ మురళి బాలికల ఆరోగ్యం,పోషకాహారం,రక్తహీనత నివారణ,పునరుత్పత్తి ఆరోగ్యంపై వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సింహాద్రి సూర్యనారాయణ,పసగొడుగుల రమణ,పాపారావు,మహిళా పోలీసులు,అంగన్వాడీ సిబ్బంది,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు అడిషనల్ కోర్టు ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి

**- పరిశీలించిన రాజమహేంద్రవరం మొదటి అదనపు జిల్లా జడ్జి సునంద**
**- జూనియర్ సివిల్ జడ్జి ఎల్. గోపీనాథ్**

గాయత్రి వార్తలు

ప్రత్తిపాడు న్యాయవ్యవస్థ అభివృద్ధిలో కీలక ఘట్టంగా అడిషనల్ కోర్టు ప్రారంభానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.శనివారం ఉదయం రాజమహేంద్రవరం గౌరవ మొదటి అదనపు జిల్లా జడ్జి సునంద, జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ తో కలిసి ప్రత్తిపాడు కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ నెల 10వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు గౌరవ హైకోర్టు జడ్జులు బట్టు దేవానంద్,ఆర్. రఘునందనరావు,బి.వి.ఎల్.ఎన్. చక్రవర్తి,జగడం సుమతి, న్యాయపతి విజయ్ చేతుల మీదుగా ప్రత్తిపాడు అడిషనల్ కోర్టు ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు,ప్రధాన కార్యదర్శి బొంగుళూరి మధుబాబు,ఉపాధ్యక్షురాలు ఆడారి సుగుణ,జాయింట్ సెక్రటరీ గెడ్డం కామేశ్వరరావు,ట్రెజరర్ శ్రీమతి అవసరాల దేవి,లైబ్రరీ సెక్రటరీ లింగంపల్లి శివకుమార్,కార్యనిర్వాహక సభ్యులు శలపాక శివప్రసాద్, బెహరా లక్ష్మీ ప్రసన్న,అలాగే సీనియర్ న్యాయవాదులు కొల్లా వీర్రాజు, అనిసింగరాజు కుక్కుటేశ్వరరావు, రమణం వీర వెంకటరావు,పాలట్ల కాళీప్రసాదరావు, పిల్లి బలరాముడు,కిలపర్తి శ్రీనివాస్,మాదాల



మంజూష,రెడ్నం వెంకటరెడ్డి,వనపర్తి మూర్తి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను సమన్వయంతో పరిశీలించారు.ఈ అడిషనల్ కోర్టు ప్రారంభంతో ప్రత్తిపాడు ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత వేగంగా,సులభంగా అందుబాటులోకి రానున్నాయని న్యాయవాదులు పేర్కొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన వేమూరు ఎమ్మెల్యే, ఆనందబాబు

గాయత్రి వార్తలు

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం అమృతలూరులో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘ నిధులతో ఎంపీపీ రాపర్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వేమూరు ఎమ్మెల్యే,నక్కా ఆనందబాబు శనివారం ప్రారంభించారు.అమృతలూరు గ్రామంలోని ఎస్.సి,ఏరియాలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సైడ్ డ్రైన్స్ మరియు రూ. 8 లక్షల వ్యయంతో మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్మించిన ప్రజావేదికను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తొలుత ఎంపీపీ రాపర్ల నరేంద్ర కుమార్ ఎమ్మెల్యే ఆనందబాబుకు పుష్పగుచ్ఛం అందించి



దుశ్శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,భారత తొలి ఉప ప్రధాని,బాబు జగ్జీవన్ రామ్,జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు వేసి నివాళులర్పించారు.మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఎమ్మెల్యే,ఆనందబాబు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.మండల గ్రామాల్లో మండల పరిషత్ నిధుల నుండి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఎంపీపీ రాపర్ల నరేంద్ర కుమార్ వివరించారు.మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి భీమవరపు మధుసూదన్ రెడ్డి స్వాగతం పలికిన కార్యక్రమంలో ఎంపీడీవో,బి.మారుతి శేషమాంబ, మండల తహసిల్దార్,కూచిపూడి బాబు,వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.పూర్ణ కుమారి, అమృతలూరు పెదపూడి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్లు, కొత్తపల్లి రవీంద్రబాబు,కొసరాజు దేవకుమార్,పార్టీ వివిధ శ్రేణుల నాయకులు,మండల,గ్రామస్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గండేపల్లి లో స్పౌస్ పెన్షన్లను పంపిణీ చేసిన

**- గ్రామతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ**



గాయత్రి వార్తలు

గండేపల్లి గ్రామంలో స్పౌస్ పెన్షన్లను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇటీవల మరణించిన దేవళ్ళ సుబ్బారావు పెన్షన్‌ను ఆయన సతీమణి దేవళ్ళ సావిత్రి కి, పేరూరి సత్యనారాయణ పెన్షన్‌ను ఆయన సతీమణికి దుర్గా భవాని కి అందజేశారు. ఈ సందర్భంగా బొల్లంరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని, కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి వచ్చే నెలలో వెంటనే స్పౌస్ పెన్షన్ అందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్నారని భర్త కోల్పోయిన వారికి ఈ పెన్షన్ ఎంతో ఆసరాగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, ఇప్పెర్ల సురేష్, వెంపాటి రాంబాబు, ఉండవిల్లి రాధాకృష్ణ, యడ్ల తాతారావు, పంచాయతీ సెక్రెటరీ ఫణీంద్ర కుమార్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజీ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ప్రభంజనం

**- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

గాయత్రి వార్తలు



జగ్గంపేట మండలం ఇ ర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో గొల్లలగుంట ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను తీసుకుని ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అన్ని సౌకర్యాలతో, ఉత్తమ విద్యతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో 595 మార్కులు సాధించిన విద్యార్థులు 13 కాగా 590 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 200 మంది అని ప్రతిభావంతులైన, పట్టభద్రులైన టీచర్లతో, అత్యాధునిక సౌకర్యాలతో అత్యుత్తమ ప్రమాణాలతో మన ప్రభుత్వ పాఠశాలలు, టెన్త్ రిజల్ట్ ఆఫ్ ఫస్ట్, పర్ఫామెన్స్ లో బెస్ట్ అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

# కీ"శే"బళ్లారి పెద్ద చెంచయ్య జ్ఞాపకార్థం అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం



గాయత్రి వార్తలు

శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో నిర్వహించే అన్న ప్రసాద భోజనాలకు ఈ వారం దాతలుగా కీర్తిశేషులు బళ్ళారి పెద్ద చెంచయ్య జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు ధర్మపత్ని బళ్ళారి లక్ష్మమ్మ వారి కుమారులు బళ్ళారి ముక్కంటి ధర్మపత్ని పార్వతి బళ్ళారి శంకర్రావు ధర్మపత్ని సునీత మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు పల్లా పద్మ, అయినవోలు నాగమణి, వెంపటి వెంకట్రావమ్మ, గ్రంధి సామ్రాజ్యం, కోట వరలక్ష్మి, ఆతుకూరి అంజని,ఊటుకూరి వెంకాయమ్మ, సముద్రాల పద్మ, దేవరకొండ శైలజ, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

# గొల్లలగుంట హై స్కూల్ విద్యార్థిని రాయుడు లావణ్య శ్రీ వీర వెంకట సౌమ్య కి

**- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన సన్మానం**



గాయత్రి వార్తలు

జగ్గంపేట మండలం గొల్లలగుంట హై స్కూల్‌లో చదువుతూ 552 మార్కులతో పాఠశాలకే ప్రథమ స్థానం సాధించిన రాయుడు లావణ్య శ్రీ వీర వెంకట సౌమ్య ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం ఇర్రిపాకలోని తన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. లావణ్య శ్రీ వీర వెంకట సౌమ్య గొల్లలగుంట గ్రామ టిడిపి యువనేత రాయుడు వీరబాబు కుమార్తె.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని లావణ్య శ్రీ ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. పట్టుదల, కృషి ఉంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని, లావణ్య శ్రీ వీర వెంకట సౌమ్య అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి విద్యార్థి క్లాస్ ఫస్ట్ కోసం ప్రయత్నించాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం లావణ్య శ్రీకి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గొల్లలగుంట గ్రామ పెద్దలు, హై స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల పునరావాసం పై జూమ్ మీటింగ్

**– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్ అండ్ ఆర్ కమిషనర్లతో సమీక్ష**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్




పోలవరం ప్రాజెక్ట్ పరిధిలోని పాపికొండ వన్యప్రాణి సంరక్షణా ప్రాంతంలోని 21 గ్రామాలకు సంబంధించిన సర్వే పనులను ఆ గ్రామాలలోని నిర్వాసితులకు పునరావాస ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ శనివారం రాష్ట్ర సచివాలయం నుండి ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లు, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్, రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్లతో రాష్ట్ర సచివాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ పాపికొండ వన్యప్రాణి సంరక్షణా ప్రాంతంలోని 21 గ్రామాలకు సంబంధించిన సర్వే పనులను ఆ గ్రామాలలోని నిర్వాసితులకు పునరావాస ప్రణాళికను రూపొందించి వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను సీఎస్ సాయిప్రసాద్ ఆదేశించారు.

# జాతీయ లోక్ అదాలత్ జూలై 11 కు వాయిదా

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ముందస్తు షెడ్యూల్ ప్రకారం జాతీయ లోక్ అదాలత్ ఈనెల 9 న నిర్వహించాల్సి ఉండగా జూలై 11 కు వాయిదా పడినట్లు చింతలపూడి మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ సిహెచ్ మధు బాబు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. కక్షిదారులు ఈ మార్పును గమనించి తమ కేసుల పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు.

# ఇంటి పన్ను చెల్లింపుపై అవగాహన

**– జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలంలోని గుర్వాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం జరిగిన పన్ను వసూలు కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో జగదాంబ పాల్గొని, గ్రామస్తుల కు ఇంటి పన్ను చెల్లింపుల పై గల 5% రాయితీ ల పై అవగాహన కల్పించి రూ.7200/- లు స్వర్ణపంచాయత్ పోర్టల్ ద్వారా చెల్లింపు చేయించారు.

**5% రాయితీ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, మే 1 నుండి మే 31వ తేదీ లోపు ఇంటి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ వర్తిస్తుంది.సకాలంలో పన్ను చెల్లించి ప్రభుత్వ రాయితీని పొందాలని, తద్వారా గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.పంచాయతీ సిబ్బంది పన్ను వసూలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పన్నులు చెల్లించాలని, ఈ నెలలో లభించే 5% రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సిఈఓ కోరారు.. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్ , మాజీ సర్పంచ్ గుబ్బల సత్యవేణి,పంచాయతీ కార్యదర్శి షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ తో హిందూ సమ్మేళన విస్తృత ప్రచారం.

గాయత్రి వార్తలు

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన సమితి కార్యక్రమం హిందూ సమ్మేళన అధ్యక్షుడు బందెల రమేష్ ఆధ్వర్యంలో ముందస్తుగా శనివారం బైక్ ర్యాలీతో విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు మండల కేంద్రం లోని అన్ని వార్డుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను పంపిణీ చేస్తూ, హిందూ సోదరులందరికీ ఆహ్వాన పత్రాలను అందజేశారు. వార్డుల్లో కోలాట భజన బృందం పాటలు పాడుతూ, సందడి చేశారు.

# బాబుజి కాలనీ స్మశాన వాటికకు నూతన రూపు

**– ఎమ్మెల్యేకు గిరిజనుల ఘన సన్మానం**

గాయత్రి వార్తలు

సూళ్లూరుపేటలోని బాబుజి కాలనీలో గిరిజనులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న స్మశాన వాటిక సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. కాలనీ పరిధిలో ఉన్న స్మశాన వాటికను పునరుద్ధరించి, మరమ్మత్తులు చేపట్టి వినియోగానికి అనుకూలంగా మార్చిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీకు గిరిజనులు ఘనంగా శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల వరకు స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కొరతతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో మరింత కష్టాలు ఎదురయ్యేవని, అంత్యక్రియలు నిర్వహించడంలో అనేక సమస్యలు వచ్చేవని స్థానికులు పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్మశాన వాటిక మరమ్మత్తులకు ఆదేశాలు జారీ చేయడంతో





పనులు వేగంగా పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ, “ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడం ఎంతో ఆనందంగా ఉంది. మా సమస్యను అర్థం చేసుకుని వెంటనే చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకు ఎప్పటికీ రుణపడి ఉంటాం” అని తెలిపారు. అలాగే కాలనీలో ఇంకా మిగిలి ఉన్న సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రోడ్డు సౌకర్యం అభివృద్ధి చేయడం, తాగునీటి కోసం బోరు ఏర్పాటు చేయాలని కోరగా, ఈ అంశాలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడంలో కీలక పాత్ర పోషించిన టిడిపి నాయకులు వల్లూరు శ్యాంసుందర్, కట్ట జనార్ధన యాదవ్‌లకు గిరిజనులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి కృషి వల్లే ఈ సమస్య త్వరగా పరిష్కారం దిశగా అడుగులు పడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. బాబుజి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇది ఒక మంచి ఆరంభమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

15

# పదో తరగతి టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం

గాయత్రి వార్తలు

ఒంగోలు.సమగ్ర ప్రణాళిక నిరంతర సాధనతో అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని జిల్లా కలెక్టర్.పి.రాజాబాబు చెప్పారు. తాజాగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో వచ్చిన ఫలితాలే దీనికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వివిధ శాఖల ఆధ్వర్యంలోని సంక్షేమ హాస్టళ్లలో చదువుతూ టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో అభినందన కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ‘ వన్ ఆఫీసర్ – వన్ ఇనిస్టిట్యూట్ ‘ పేరుతో ప్రతి జిల్లాస్థాయి అధికారి సంక్షేమ హాస్టళ్లను రెగ్యులరుగా తనిఖీ చేసి వాటిలోని సమస్యలపరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా విద్యార్థులలో విశ్వాసాన్ని పొందించామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కూడా వివిధ శాఖల మండల స్థాయి అధికారులను ఇన్చార్జిలుగా నియమించి ‘ 100 రోజుల ప్రణాళిక ‘ అమలవుతున్న తీరును పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు.హాస్టళ్లలో చదివే విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి అధికార యంత్రాంగం మొత్తం సమిష్టిగా పనిచేయడంతో ఈసారి టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా నాలుగో స్థానంలో



నిలిచిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన స్థానం కోసం ప్రారంభం నుంచి దృష్టి సారిస్తామని చెప్పారు. వెన్ను తట్టి ప్రోత్సహిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించే సత్తా ఉందన్నారు. వారికి ఈ విధంగా టీచర్లు, తల్లిదండ్రులు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ చెప్పారు. పిల్లలలోని ఆసక్తిని గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. కలెక్టర్ లక్ష సహాయం టెన్త్ ఫలితాలలో 590కి పైగా మార్కులు సాధించిన 13 మందికి, మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన 31 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల చొప్పున ఈ కార్యక్రమంలో ప్రోత్సాహక నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంస పత్రం ఇచ్చి సత్కరించారు. దీనికోసం కలెక్టర్ వ్యక్తిగతంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసినట్లు డీఈవో రేణుక తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకం, క్షేత్రస్థాయి పరిస్థితిని ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పర్యవేక్షించటం ద్వారా జిల్లాలో ఈసారి మంచి ఫలితాలు వచ్చాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ప్రభుత్వ పరీక్షల విభాగం జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ జయ, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, డిప్యూటీ డీఈవోలు, ఎంఈఓలు, ర్యాంకులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకులంలో స్కూల్ ఫస్ట్

**– 563 మార్కులతో విద్యార్థి అద్భుత ప్రతిభ**

గాయత్రి వార్తలు

సూళ్లూరుపేట: డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు వెలువడగా, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లారు. ముఖ్యంగా సి సెక్షన్‌కు చెందిన ఒక ప్రతిభావంతుడు 600లో 563 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఈ విద్యార్థి సాధించిన విజయంతో పాఠశాలలో ఆనంద వాతావరణం నెలకొంది. క్రమశిక్షణతో చదువుతూ, ప్రతి విషయంపై పట్టుదలతో శ్రమించిన ఫలితంగా ఈ ఘనత సాధ్యమైందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థి ప్రతిరోజూ క్రమపద్ధతిలో చదువుతూ, ఉపాధ్యాయులు ఇచ్చిన మార్గదర్శకత్వాన్ని కచ్చితంగా పాటించడం ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, “మా గురుకుల విద్యార్థులు ప్రతి



సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈసారి స్కూల్ ఫస్ట్ సాధించిన విద్యార్థి కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది. గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విలువల బోధన కూడా జరుగుతుందనే దానికి ఇది నిదర్శనం” అని అన్నారు.ఇంకా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థి విజయం వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాల వాతావరణం, నిరంతర సాధన ముఖ్య పాత్ర పోషించాయని తెలిపారు. ఇతర విద్యార్థులు కూడా ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, సహవిద్యార్థులు విజేతను అభినందించి, భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. సూళ్లూరుపేట ప్రాంతంలో గురుకుల పాఠశాలలు విద్యా రంగంలో తమ ప్రత్యేక స్థానాన్ని మరోసారి చాటుకున్నాయని స్థానికులు పేర్కొన్నారు.

## బాలకృష్ణ- కొరటాల కాంబో ఫిక్స్..
# మాస్‌కు మళ్లీ పండగ



టాలీవుడ్‌లో మరో క్రేజీ మాస్ కాంబో ఫిక్స్ అయింది. బాలకృష్ణ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో సినిమా రానున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. నేడు ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. "అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది" అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. దర్శకుడు ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశారని త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని టీమ్ తెలిపింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ - గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. ఇందులో బాలయ్యకు జోడీగా నయనతార నటిస్తున్నట్లు సమాచారం.



# రెండో వారంలో..
# రెండో పాటతో!

'ది ప్యారడైజ్' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు నాని. ఆయన నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి నిర్మాత. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి బయటకొచ్చిన "ఆయా షేర్.." పాటకి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇందులోని రెండో గీతాన్ని విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. మే రెండో వారంలో దీన్ని బయటకు వదలనున్నారని.. ఇదో ప్రేమ గీతంగా ఉండనుందని సమాచారం. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమాని ఆగస్టు 21న థియేటర్లలోకి తీసుకు రానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీనికి తగ్గట్లుగానే మే చివరి నాటికి చిత్రీకరణ పూర్తి చేయాలన్న లక్ష్యంతో చిత్ర బృందం షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఛావా హీరో... 'మహావతార్'?

గతేడాది 'ఛావా' సినిమాలో శంభాజీ మహారాజ్ పాత్రలో థియేటర్లలో రుద్ర తాండవం చేసి బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో రికార్డు సృష్టించాడు బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్. ఇప్పుడాయన పరశురాముడిగా మరో శక్తిమంతమైన పాత్రలో తెరపై అదరగొట్టడానికి సన్నద్ధమవుతున్నారు. విక్కీ ప్రధాన పాత్రలో అమర్ కౌశిక్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'మహావతార్'. తాజాగా ఈ సినిమాని 2027 జనవరిలో పట్టాలెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. "వచ్చే సంవత్సరమంతా 'మహావతార్' షూటింగ్‌కే సమయాన్ని కేటాయించనున్నాడు విక్కీ. దీన్ని ఆయన జీవితంలో ఒక్కసారి మాత్రమే వచ్చే ప్రాజెక్ట్‌గా భావిస్తున్నాడు. అందుకు తగ్గట్లే ఇందులోని తన పాత్ర కోసం శారీరకంగా తనని తాను మార్చుకోవడానికి ఆరు నెలలు శిక్షణ తీసుకోబోతున్నాడ"ని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.




# అందుకే సీఈఓలు గోల్ఫ్ ఆడతారు: మాధవన్

గోల్ఫ్ కేవలం ఆట మాత్రమే కాదని.. అది ఆడితే క్రమశిక్షణ అలవడుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని నటుడు మాధవన్ అన్నారు. తన కెరీర్‌పై ఈ ఆట ప్రభావాన్ని తాజాగా వివరించారు. షూటింగ్ సమయంలో చుట్టూ జనం ఉన్న ప్రాంతాల్లో ఏకాగ్రత కోల్పోకుండా ఉండడానికి ఈ క్రీడ తనకెంతో సహాయపడుతుందని తెలిపారు. ముఖ్యంగా నటనలో, వ్యక్తిగత జీవితంలో నిలకడగా, ఏకాగ్రతతో ఉండటానికి గోల్ఫ్ బాగా ఉపయోగపడుతుందన్నారు."ప్రపంచంలో మీతో మీరు పోటీపడే ఏకైక ఆట గోల్ఫ్. ఇందులో మరెవరితోనూ పోటీ ఉండదు. ఏకాగ్రతతో ఆడాలి. పర్ఫెక్ట్ షాట్ కొట్టడం పైనే దృష్టిపెట్టాలి"అని మాధవన్ అన్నారు. ఈ ఏకాగ్రతే తనకు పాత్రలో లీనమవడానికి ఉపయోగపడిందని చెప్పారు. బిలియనీర్లు, పెద్ద కంపెనీల సీఈఓలకు కూడా ఈ ఆటపై ఆసక్తి ఎక్కువని మాధవన్ అన్నారు. గోల్ఫ్ ఆడేటప్పుడు ఒక వ్యక్తి ఒత్తిడిలో ఎలా స్పందిస్తాడనే విషయం తెలుస్తుందని చెప్పారు. ఓటమి ఎదురైనప్పుడు తన తప్పును అంగీకరిస్తాడా.. లేదంటే ఇతరులపై నిందలు వేస్తాడా అనేది ఈ ఆటతో బయటపడుతుందని అన్నారు. దీనివల్ల భావోద్వేగాలు అదుపులో ఉంటాయని తెలిపారు.



# సినీ నటి అషురెడ్డి కేసు.. మీడియాకు హైకోర్టు ఆదేశాలు

కొన్ని రోజులుగా సినీ నటి అషురెడ్డి వార్తల్లో ఉన్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై ధర్మేంద్రను పెళ్లి చేసుకుంటానని మోసగించిందన్న ఆరోపణలతో సీసీఎస్‌లో ఆమెపై కేసు నమోదైంది. దీనిపై ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాజాగా ఈ కేసు విషయంలో మీడియాకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆమె పరువుకు భంగం కలిగించే వార్తలను ప్రసారం చేయకూడదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ అషు రెడ్డి ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు."గత కొన్ని రోజులుగా నాపై మీడియా, సామాజిక మాధ్యమాలు, కంటెంట్ క్రియేటర్లు నిరాధార కథనాలను ప్రసారం చేస్తున్నారు. ప్రస్తుతం నాపై వచ్చిన ఆరోపణల కేసు కోర్టు పరిధిలో ఉంది. నా పరువుకు భంగం కలిగించే కంటెంట్‌ను ప్రసారం చేయొద్దని హైకోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టు ఆదేశాలను గౌరవించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నా ప్రైవసీకి భంగం కలిగించవద్దని మీడియాను, నెటిజన్లను కోరుతున్నాను. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆ అభ్యంతరకర పోస్టులను తొలగించాలని, కొత్తవి ప్రచురించకుండా సహకరించాలని కోరుతున్నా. నాకు సపోర్ట్ చేస్తున్న వారికి ధన్యవాదాలు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయి" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు.



## అన్‌స్టాపబుల్...
# సావిత్రి

బాక్సాఫీసు వద్ద విజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది కథానాయిక కీర్తి సురేశ్. ఈ ఏడాది కూడా వరుస చిత్రాలలో నటిస్తూ మంచి జోరుమీదుందీ తార. ఈ నేపథ్యంలో తాజాగా తమిళంలో రానున్న ఆమె కొత్త చిత్రం 'సత్తియవాన్ సావిత్రి'ని సామాజిక మాధ్యమాలలో ప్రకటించింది. ఈ మేరకు 'ప్రశాంతతో కూడిన ముఖం... అన్‌స్టాపబుల్ ఫోర్స్.. ఇప్పుడిది ఆమె ఆట..' అనే వ్యాఖ్యలతో ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించింది. కీర్తి సురేశ్, దర్శకుడు మిస్కిన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రమిది. ప్రవీణ్ ఎస్ విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. విడుదలైన ఈ పోస్టర్‌లో కీర్తి వివాహిత మహిళగా న్యాయవాదుల మధ్య సీరియస్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో బాల శరవణన్, చారుకేశ్, శిల్పా మంజునాథ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఉత్కంఠభరితమైన కోర్టు రూమ్ డ్రామా నేపథ్యంలో రూపొందిస్తున్నట్లు సమాచారం.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.